# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 21 మార్చ్ 2024





# ప్రభుత్వ భూములు...

# అన్యాక్రాంతం కాకుండా చూడాలి



- రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- ప్రభుత్వ భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.
- ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.
- అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేసిన-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ ,మున్సిపల్, పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ , నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ,మునిసిపల్ అధికారుల తో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా జిల్లాలోని సంగారెడ్డి, పటాన్చెరు, జిన్నారం, తదితర మండలాలలో చెరువు లు, కుంటలు ప్రభుత్వ ఇతర ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.



వివరాలు 2లో

## టీచర్‌గా..

# 'కలెక్టర్'

ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా మారిన కలెక్టర్





వివరాలు 2లో

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం చేసిన మంత్రివర్యులు

దామోదర్ రాజనర్సింహ, కాట శ్రీనివాస్



వివరాలు 5లో

## పార్లమెంట్ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనది.

అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఏ ఎస్పీ మహేందర్ తో కలసి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల ఇంటెలిజెన్స్ కమిటీలో సమీక్ష.

ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్



వివరాలు 2లో

# చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన

# ఎస్ ఎస్ టి, టీంలు అప్రమత్తంగా ఉండాలి

ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారణ ఎన్నికల్లో 2024 , ఎన్నికల నియమావళి లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్,

వివరాలు 2లో



# ప్రభుత్వ భూములు...

# అన్యాక్రాంతం కాకుండా చూడాలి

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు కుంటలు ఎఫ్ టి ఎల్ పరిధిని అధికారులు సర్వే చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పటాన్చెరు, జిన్నారం, సంగారెడ్డి తదితర మండలాలలోని పెద్ద చెరువుల రికార్డులను వెంటనే సమర్పించాలని రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు ఆదేశించారుఅన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ, మున్సిపల్ , ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ భూములు పరిరక్షించాలి అన్నారు. మైనింగ్ అనుమతులకు రెవెన్యూ అధికారులు ఎన్వోసీ తప్పనిసరి అన్నారు. అనుమతి పొందిన మేరకే మైనింగ్ జరిగేలా అధికారులు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. బొల్లారం ఎర్రగుంట చెరువులో ఏర్పాటుచేసిన వెంచర్ వివరాలు వెంటనే ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు.ధరణి పెండింగ్ సమస్యలను రెవెన్యూ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములు ఆక్రమణకాకుండా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చూడాలన్నారు పల్లె ప్రకృతి వానాలు, ఇతర ప్రభుత్వ స్థలాలు గ్రామస్థాయిలో కాపాడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనన్నారు ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారుల సహాయంతో నోటీసులు అందజేసి ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ అధికారులు నోటీసులు మాత్రమే ఇచ్చి కూర్చుంటారని చర్యలు చేపట్టారని అసహనం వ్యక్తం చేసారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , డి పి ఓ సాయిబాబా , నీటి పారుదల శాఖ ఎస్ ఈ మురళీధర్ , ఆర్ డి ఓ వసంత కుమారి , సంబంధిత మండలాల తహసీల్దారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్‌గా..

# 'కలెక్టర్'

మొదటిపేజీ తరువాయి...

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక మెదక్ మండలం లోని పాషా పూర్ (ఖజీ పల్లీ గ్రామపంచాయతీ పరిది)ప్రాథమిక పాఠశాల లో టీచర్ గా మారి విద్యార్థులకు గణితం పాటాలు బోధించారు.పాఠశాల లో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం ను,తరగతి గదులను ,త్రాగునీటి నీ,మరుగు దొడ్ల ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు ఉన్నతమైనదనీ , చదువు వల్ల జ్ఞానం పెంపొందుతుంది అన్నారు. విద్యార్థులను గణితం ,ఎక్కలలో పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులకు గణితం పాటాలు బోధించారు.గణితం ,ఎక్కలలో సమస్య ను పరిష్కరించిన విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి,మెదక్ తహసిల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన

# ఎస్ ఎస్ టీ, టీంలు అప్రమత్తంగా ఉండాలి



మొదటిపేజీ తరువాయి...

బుదవారం జిల్లా లోని మెదక్ నియోజకవర్గం లోని ఎస్ ఎస్ టి , శంకరంపేట్, రామాయంపేట మండలంలోని అక్కన్నపేట వద్ద ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి బృందం ఏర్పాటు చేసిన పోలీస్ చేక్ పోస్ట్ ను ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా ఎస్ ఎస్ టి టీమ్ కు పలు సూచనలు సలహాలు అందించారు. పలు రికార్డ్ లు,పరిశీలించారు.

ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని అన్నారు.చెక్ పోస్టు ల వద్ద సి సి కెమెరాలు 24 గంటలు పనిచేయాలని అదేశింశించారు. ప్రజలకు సి- విజిల్,1950 ,టోల్ ఫ్రీ నంబర్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించాలని, ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కనబర్చిలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గీతమ్‌లో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం






పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), హైదరాబాద్ బుధవారం 'ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. 'పరిశుభ్రమైన నోరే.. ఆరోగ్యకరమైన దేహం' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో రూట్ కెనాల్, ఫేషియల్ ట్రామా కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాము నోముల ముఖ్య అతిథిగా హాజరై సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నోటి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.నోటి ఆరోగ్యం, దెహిక ఆరోగ్య సమస్యల మధ్య సంబంధాన్ని డాక్టర్ రాము ప్రస్తావిస్తూ, నోటి నుంచి బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం చూపుతుందన్నారు, పళ్ల సుధ్య ఖాళీలు, చిగుళ్ల వ్యాధి, నోటి దుర్వాసన నంటి సాధారణ దంత సమస్యలన నివారించడంలో క్రమబద్ధంగా బ్రష్ చేసుకోవడం, ఫ్లాసింగ్ వంటి మంచి నోటి పరిశుభ్రత పద్ధతులను ఆయన వివరించారు.ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ కె. మౌనిక మాట్లాడుతూ, సరైన జీర్ణక్రియ, ఆత్మగౌరవం, ఇరుగు పొరుగుతో సులువుగా కలవడం వంటి వాటి కోసం నోటిని ఆరోగ్యకరంగా ఉంచుకోవడం ఎంతో అవసరమన్నారు. రోజుకు రెండుసార్లు మెత్తటి బ్రెష్తో పళ్లు తోడుడం, నాలుకను ప్రతిరోజూ శుభ్రం చేయడం, చక్కెరను పరిమితంగా తీసుకోవడం, దంత వైద్యుడిని క్రమం తప్పకుండా సందర్శించడం, మరెన్నో నోటి పరిశుభ్రత పద్ధతులను ఆమె వివరించారు.గీతం స్టూడెంట్ లెఫ్ట్, గీతం ఫార్మసీ స్టూడెంట్ అసోసియేషన్ (జీపీఎస్ఏ) సహకారంతో నిర్వహించిన నోటి ఆరోగ్య అవగాహన శిబిరంలో అతిథులు ఇద్దరూ పాల్గొని, తగు సూచనలు చేశారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని ఈ కార్యక్రమాలను సమన్వయం చేశారు.నోటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, సాధారణ ఆరోగ్యానికి దానికి ఉన్న సంబంధం గురించిన అవగాహన, పెంపొందించడానికి ప్రతియేటా మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. నోటి పరిశుభ్రత పద్ధతులను ప్రోత్సహించడంపై దృష్టి పెడతారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనది.

**అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఏ ఎస్పీ మహేందర్ తో కలసి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల ఇంటెలిజెన్స్ కమిటీలో సమీక్ష.**

**ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన ఎన్నికల జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ మహేందర్ పోలీస్, రెవెన్యూ ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, ఎల్ డి ఎం అధికారులతో కలసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక వ్యయ ప్రాంతాలను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని మద్యం, గంజాయి, నార్కోటిక్స్ రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, నార్కోటిక్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసినచర్యలపై చర్చించారు. ఎన్నికల్లో సమస్యాత్మక వ్యయ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ ఉంచి డబ్బు మద్యం ఇతర పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్డీవో రమాదేవి, ఎల్డీఎం, నరసింహమూర్తి, మెదక్ డిఎస్పి రాజేష్, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

**పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎస్ఫీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ పాల్గొన్నారు, వారికి మండల నాయకులు గజమాలతో గణంగా ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నాయకులను గాలి అనిల్ కుమార్ ని పరిచయం చేశారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ సభ్యునిలా కష్టసుఖాల్లో అందుబాటులో ఉంటానని , ప్రజలు తనకు అవకాశం ఇస్తే జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయింది వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని జనాలు నిర్ణయించుకున్నారు.ఈసారి మనం అందరం కష్టపడి పని చేస్తే జహీరాబాద్ నుంచి భారీ అధిక్యం ఇవ్వొచ్చు ఈ కార్యక్రంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినుధులు తదితరులు పాల్గొన్నారు..



# ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి ఆ సంఘటిత కార్యక్రమాలు చేపట్టవద్దు

సీఐ విద్యాసాగర్



కొండపాక మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు ఎలాంటి అ సంఘటిత కార్యక్రమం చేపట్టితే వారిపై చట్టపరమైన కేసులు విధించబడతాయని సిద్దిపేట త్రీ టౌన్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు బుధవారం త్రీ టౌన్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఏ పార్టీ వారైనా అనుమతులు లేకుండా రోడ్లపై ధర్నాలు సమావేశాలు ఏర్పాటు చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు ఏ పార్టీకి చెందిన వారేనా సమావేశాలు సభలు ఏర్పాటు చేయాలనుకుంటే ముందుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుండి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు ఒకవేళ ఒకే రోజు రెండు పార్టీలకు చెందిన వారు పరిమిషన్ కు అప్లై చేసుకున్నచో ముందు చేసుకున్న వారికి మాత్రమే జరుగుతుందని వారు తెలిపారు ఈనెల 18 నుండి జూన్ 16 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అన్నారు అప్పటివరకు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయనున్నట్లు తెలిపారు సామాన్య ప్రజలు ఎవరైనా ఎక్కడికైనా వెళ్లిన వారి వద్ద 50 వేల రూపాయలకు మించి ఉండకూడదని ఒకవేళ ఉంటే మాత్రం అట్టి రూపాయలను పోలీసు అధికారులు సీజ్ చేయవలసి వస్తుందని అయన అన్నారు అట్టి రూపాయలకు వాడి వద్ద ఏదైనా ఆధారాలు ఉన్నచో 48 గంటల లోపు తిరిగి తీసుకోవచ్చని వారు తెలిపారు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సభలు సమావేశాలు ఏర్పాటు చేయాలనుకుంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద నుండి తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని అన్నారు వర్గాల కులాల మధ్య విభేదాలు తెచ్చే విధంగా ఎవరైనా సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూప్ లలో పోస్టులు చేసేవారిపై చెట్టుపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని తెలిపారు మెదక్ పార్లమెంటులో సిద్దిపేట గజ్వేల్ అసెంబ్లీ 2 మన పరిధిలోకి వస్తాయని రెండు నియోజకవర్గాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఎన్నికల వేల కేంద్ర బలగాలు కూడా వస్తున్నాయని తెలిపారు సోషల్ మీడియా వాట్సాప్ ఇలాంటి గ్రూప్ మెసేజ్ లతో ఎలాంటి అభ్యంతరమైన పోస్టులు పెట్టితే గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని అతనిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు ప్రజలు తమకు సహకరించాలని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్క సహకరించాలని అన్నారు

# రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి సంఘం నాయకులకు ఇవ్వాలి

## : మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో చైర్మన్గా రెడ్డి సంఘం నాయకులకు ఇవ్వాలని కొండపాక మండల రెడ్డి జేఏసీ అధ్యక్షులు రెడ్డి అన్నారు కార్పొరేషన్ కోసం రెడ్డి సంఘం నాయకులు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోరాటం చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఘనత సంఘ నాయకులకు దక్కుతుందన్నారు గత ప్రభుత్వము రెడ్డిలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వమైన కార్పొరేషన్ ప్రకటించినందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పేద రెడ్డిలకు ఎంతో మేలు కలుగుతుందని గ్రామాల్లో ఉన్న పేద రెడ్డిలు కొంతైనా అభివృద్ధి చెందుతారని అన్నారు మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రెడ్డిల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు విషయాన్ని గుర్తు పెట్టుకొని చైర్మన్ ను తొందరగా ప్రకటించాలని వారు కోరారు

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు సిఐ శ్రీను



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : నేడు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేర్యాల సిఐ ఎల్ శీను అన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం చేర్యాల సిఐ శీను పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకొని కొండాపూర్ గ్రామ ప్రజలు ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికా వద్దని భయాందోళనల చెందకుండా స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఓటర్లను ప్రలోబాలకు గురిచేసిన స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలు మద్యం సేవించుట లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా పరిసర ప్రాంతాల్లో గంజాయి మాదకద్రవ్యాలు విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ ఏఎస్ఐ జిల్లా జగదీశ్వర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు కుష్టు వ్యాధి నివారణకు ఇంటింటి సర్వే చేపట్టారు.బుధవారం జిన్నారం, పెద్దమ్మ గూడెం, నల్తిగూడెం గ్రామాలలో ఆశా వర్కర్లు నాగమణి, నజీమా ఇంటింటి సర్వే నిర్వహించారు.సర్వేలో ఓ మహిళకు కుష్టు లక్షణాలు ఉన్నట్లు గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సర్వే ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమైందని 24వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు..



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ :. పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని ప్రభుత్వ భూములను బుధవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు.. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడి పలు వివరాలు సేకరించారు.. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై 8 మందికి నోటీసులు అందజేసినట్లు తాసిల్దార్ గ్రేసీ బాయ్ అదనపు కలెక్టర్ కు వివరించారు.. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్.. ఆర్ ఐ శరనప్ప సర్వేయర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు...

# ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఈటెల గారి జన్మదినాన్ని పురస్కరించుకొని శామీర్పేట్ లోని వారి నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని ఈటెల గారికి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజల మనస్సులు గెలిచిన నాయకుడు, జనం కోసం పరితపించే సేవకుడు, తెలంగాణ ప్రజలందరి గొంతుక మన రాజేందరన్న అని తెలియజేశారు. వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్ గిరి నుండి భారీ విజయం సాధించి, ఉన్నత పదవులను అధిరోహించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన నాయకులు సల్ల సాయి కిరణ్, తాల్మెల్మ రాము, మల్లెం లక్ష్మణ్, మునిపల్లి రమేష్, నరేష్ కుమార్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



కొండపాక మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బందారం గ్రామంలో మరుమాముల రామచంద్రం కు చెందిన ఆవు విద్యుత్ షాక్ గురై మృతి చెందింది రోజు మాదిరిగా ఆవులను మేపడానికి తీసుకువెళ్తుండగా రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్ఫారం చాలా కిందికి ఉండడంతో అవు విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు రామచంద్రం తెలిపారు విషయం తెచ్చుకున్న విద్యుత్ అధికారులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విషయాన్ని తెలుసుకున్నారు బాధ్యునికి తమ వంతు సహాయం అందే విధంగా కృషి చేస్తామని విద్యుత్ అధికారులు చెప్పినట్లు రామచంద్రం తెలిపారు

# శాంతి భద్రతల పరిరక్షణ పౌరులందరి బాధ్యత

**–ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పౌరులు సహకరించాలి.**
**–ఎన్నికల సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి.**
**–త్రీటౌన్ సీఐ విద్యాసాగర్.**



కొండపాక, మేజర్ న్యూస్ : శాంతియుత వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి పౌరులు, రాజకీయ నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. విద్యాసాగర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏలాంటి ధర్నాలు, నిరసనలు తెలుపకూడదని పేర్కొన్నారు. సెక్షన్ 144, 188 అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల అధికారులు మోనిటరింగ్ చేస్తూ ఉంటారు కాబట్టి ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు.

**ముందస్తు అనుమతి తప్పనిసరి**

రాజకీయ పార్టీల నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి పొందాలని సిఐ విద్యాసాగర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే ముందు దరఖాస్తు చేసుకున్న రాజకీయ పార్టీకి సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. లేనియెడల సుమోటోగా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సెంట్రల్ అర్మ్డ్ ఫోర్సు తో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఐ తెలిపారు. 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నందున 6 మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు**

రాజకీయ పార్టీల నాయకులు ఎక్స్( ట్విట్టర్ ), వాట్సఅప్ తదితర సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టకూడదని సీఐ విద్యాసాగర్ సూచించారు. ప్రచారానికే సోషల్ మీడియాను పరిమితం చేసుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే పోస్టులను అనుమతించొద్దన్నారు. గ్రూపు అడ్మిన్లు బాధ్యత తీసుకొని అనవసర మెసేజ్లపై నిఘా పెట్టాలన్నారు. వివాదాస్పద వ్యక్తులను గ్రూపు నుండి తొలగించాలని గ్రూప్ అడ్మిన్ లకు సీఐ సూచించారు.

**పెద్ద మొత్తంలో నగదు తరలించకూడదు**

పెద్ద మొత్తంలో నగదు తరలిస్తూ పట్టుబడి నష్టాలపాలు కాకూడదని సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు సిఐ విద్యాసాగర్ వెల్లడించారు. రూ. 50 వేలకు మించి తీసుకువెళ్తే విలువైన పత్రాలు ఎఫ్ ఎస్ సి,ఎస్ ఎస్ టీ బృందాలకు చూపించాలన్నారు. ఆధారాలు లేని నగదును సీజ్ చేసి కలెక్టర్ ఆఫీసులో డిపాజిట్ చేస్తామన్నారు. 24 గంటల లోపు సంబంధిత విలువైన పత్రాలు చూపించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలకు నిర్వహించుకునె సామాన్య ప్రజలు నగదు తరలింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని సిఐ కోరారు.

# గౌడ సంఘము నూతన కమిటీని సన్మానించిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గీస బిక్షపతి



కొమురవెల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని బుధవారం రోజున ఏర్పటు చేసిన సవేశంలో నూతనంగా ఎన్నుకోబడిన గౌడ సంఘం 43 మంది కమిటీ సభ్యులను అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షుడు గిసా బిక్షపతి మరియు కొమురవెల్లి గ్రామ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు స్వాములపల్లి కానకచరి శాలువతో సన్మానించి నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి ఎప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలియజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి మండల కేంద్రంలోని గౌడ సంఘం 43 మందితో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీని సన్మానించినందుకు మా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎప్పటికీ మా కమిటీ సభ్యులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ కోశాధికారి కార్యదర్శులు సహాయ సలహాదారులు కార్యవర్గ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ బలోపేతం కోసం అమ్మ ఆదర్శ కమిటీలు



బెజ్జంకి,సూర్యన్యూస్: విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు గతంలో ఉన్న స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను రద్దు చేసి ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారోజు శంకరాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించగా.కమిటీ అధ్యక్షురాలుగా నల్లాల వనిత, కన్వీనర్ గా శంకరాచారి, కమిటీ సభ్యులుగా విద్యార్థుల తల్లులను ఎన్నుకున్నారు.

# కొమురవెల్లి కి చేరుకున్న మహా పాదయాత్ర




కొమురవెల్లి, మేజర్ న్యూస్ : సనాతన హిందూ ధర్మ జాగృతిలో భాగంగా శ్రీ ఆది జగద్గురు మహదేవ్ స్వామీజీ గుడిమెట్ నేతృత్వంలో సుమారు రెండు వేల మంది భక్తులతో మహారాష్ట్ర, డిగ్లోర్,నాయగాన్, జారాద్, నారాయణఖేడ్, గుడిమెట్ నుండి కొలనుపాక వరకు నిర్వహించే మహా పాదయాత్రలో భాగంగా బుధవారం రోజున కొమురవెల్లి మలిఖార్జున స్వామి వారి దేవస్థానం వరకు




చేరుకుంది, ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ స్వామి వారిని దర్శించుకునిన అనంతరం ఏర్పాటు చేసిన ధర్మ సభలో శ్రీ సిద్ధాంత శిరోమణి ప్రవచనం సనాతన హిందూ ధర్మనీ పై అందరికీ అర్థమయ్యేలా వివరిస్తూ ప్రతినిత్యం గోవును, మాతా పితరులను,దైవమును,దేవాలయంను ఆరాధించాలని ,ప్రతి ఒక్కరిని ప్రేమిస్తూ ప్రతి ఒక్కరిలో ఉన్న శివ పరమాత్మలను దర్శించాలని బోధించారు. ఈ కార్యక్రమంలో దేవాలయనీ చైర్మన్ లక్ష్మా రెడ్డి , మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ , మాజీ ఎమ్మెల్యే డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు శివప్ప, రాష్ట్ర లింగాయత్ సమన్వయ సమితి ఉపాధ్యక్షులు బర్మని మల్లికార్జున్ ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సూరం కరుణాకర్ , వరంగల్ జిల్లా నాయకులు ఉప్పు సాంబశివుడు, కొమురవెల్లి మండలాధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పడిగన్న నాగయ్య ,సెక్రెటరీ మహాదేవుని శేషు ,కోశాధికారి రవి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్నగారి ఆంజనేయులు, స్థానచారి మల్లేశం ఉప ప్రధానార్చకులు విజయకుమార్ ,అర్చకులు భాస్కర్ ,మనోహర్ ,రవి, వినయ్,రేవణ ,సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను... నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని గాగిలాపూర్ నర్సాయిపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, నర్సరీలను మద్దూరు మండల ఎంపీడీవో రామ్మోహన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ మండలంలోని గాగిలాపూర్ నర్సాయపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనుల ద్వారా జరుగుతున్న భూమి చదును చేసే పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఉపాధి కూలీలు చేసే పనిలో కూలి ఎక్కువగా వచ్చే విధంగా పనులు చేయించాలని అన్నారు. పని ప్రదేశంలో తప్పనిసరిగా మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మెడికల్ కిట్స్ ఉంచాలని తమ సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామాలలోని నర్సరీలను, డంపింగ్ షెడ్లను పరిశీలించి నర్సరీలో పెరిగే ప్రతి మొక్కకు సస్యరక్షణ అందించి మొక్కలు చనిపోకుండా వచ్చే హరితహారం నాటికి అందే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించినట్లు తెలిపారు. గ్రామాలలో తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి రోజురోజు డంపింగ్ షడ్ కి తరలించాలని తమ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినుద్దీన్, టి ఏ మాధవి, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, రజియా, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజ స్తంభ ప్రతిష్టాపనలో మంత్రి దామోదర రాజనర్సింహ

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: వేంకటేశ్వర స్వామి అలయ ధ్వజ స్థంభం ప్రతిష్టాపనలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. అల్లాదుర్గంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. అలయంలో పున ప్రతిస్టాపన ధ్వజ స్తంభ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురాతన ఆలయాలను కాపాడుకోవడంలో పాటు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అభిలాష్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ మహేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు శుక్రు బాయ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింలు, ఎంపీటీసీ విఠల్ రెడ్డిలు పాల్గొన్నారు.



## అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాప్ పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. : సిద్ధిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ లో నిందితుడు వంగ ఐలేష్ తండ్రి సత్యనారాయణ తన ఇంటిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుచున్నాడని నమ్మదగిన సమాచారంపై బుధవారం రోజున మధ్యాహ్నం సమయమున సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు వన్టౌన్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేసి బీరు బాటిల్లు విస్కీ బాటిల్లు మొత్తం 33.10 లీటర్ల మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే, మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట అడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 871266445, 8712667446,



8712667447, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం చేసిన మంత్రివర్యులు

### దామోదర్ రాజనర్సింహ, కాట శ్రీనివాస్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : బీహెచ్ఈఎల్ సర్కిల్ హెచ్.పి పెట్రోల్ బంక్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అఓఫీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మాల్ ను ప్రారంభించిన తెలంగాణ ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర – సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ , పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ , మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జైపాల్ షాప్ ఓనర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూసేకరణ వేగ వంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట నుండి సిరిసిల్లా కు రైల్వే లైన్ భూసేకరణ జిల్లాలోని చిన్నకోడూరు, నారాయణరావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ ను వేగంగా పూర్తి చెయ్యాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో సిద్దిపేట వరకు రైల్వే పనులు పూర్తి అయ్యాయని ,జిల్లాలో చిన్నకోడూరు, నారాయణ రావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ వివరాలు గూర్చి రైల్వే అధికారులు కలెక్టర్ కి తెలిపారు. చిన్నకోడూరు, నారాయణరావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించాలని ఆయా మండల తహసీల్దార్ లకు తెలిపారు. రైల్వే లైన్ మాత్రమే కాకుండా పెండింగ్ లో ఉన్న సర్వీస్ రోడ్ భూసేకరణ సైతం



పూర్తి చెయ్యాలని సూచించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేసి రైల్వే అధికారులకు అప్పగించాలని తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డిఓ పి. సదానందం, రైల్వే ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ అమిత్ అగర్వాల్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సంతోష్ కుమార్ మరియు ఇతర అధికారులు అయా మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక




కొండపాక మేజర్ న్యూస్ : బుధవారం నాడు లకుడారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల , లకుడా రం, కుకునూరు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో క్లస్టర్ కోఆర్డినేటర్ యాకూబ్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో అధ్యక్షులుగా సమీనా బేగం నీ కన్వీనర్ గా జానకి రెడ్డి సభ్యులుగా కవిత, లావణ్య, స్వప్న లక్ష్మి, లలిత లను ఎన్నుకున్నారు. లకుడారం ప్రాథమిక పాఠశాలలో అధ్యక్షులుగా రాచకొండ బాల్ లక్ష్మి నీ కన్వీనర్ గా రమేష్ నీ సభ్యులుగా కళ్యాణి, లావణ్య, శ్రీలత ,భవాని, లత, మౌనిక ,దీప లను ఎన్నుకున్నారు. కుకునూరు పల్లి లో ప్రాథమిక పాఠశాల అధ్యక్షులుగా కొంతం లావణ్య కన్వీనర్ గా శ్రీనివాస్ రెడ్డి నీ సభ్యులుగా కవిత కళ్యాణి సుజాత ప్రమీల మమత శారద తదితరులను ఎన్నుకున్నారు . సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు మరియు సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింలు , రామారావు, శ్రీనివాస్ , కవిత, వెంకటయ్య వి. ఏ. ఓ లు కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చుంచనకోట గ్రామ శివారులో బొడిగుమ్ నర్సారెడ్డి మామిడి తోటలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై ఈ నెల 19 రాత్రి 9 గంటల సమయమున సిద్దిపేట టాస్కోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేయగా ఇద్దరు వ్యక్తులు పారిపోయినారు మిగతా ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 31,410 రూపాయలు, 6 మొబైల్ ఫోన్లు, ఒక కారు, పదివేల టోకెన్ కాయిన్స్, 150, రూపాయలయి, 100 టోకెన్ కాయిన్స్ 100 రూపాయలయి మరియు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు అన్నారు .పై సంఘటన పై చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట అడితే సమాచారం అందించాలని కోరారు జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 871266445, 8712667446, 8712667447, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పేకాట ఆడిన వారి వివరాలు. ఇరుకుల నారాయణ తండ్రి బిక్షమయ్య, వయసు 47 సంవత్సరాలు ఉమా నగర్ మేడ్చల్, అనికే శ్రీకాంత్ తండ్రి జయరాం, వయస్సు 35 సంవత్సరములు, అన్నా నగర్ హైదరాబాద్.

**పారిపోయిన వారి వివరాలు**

గొల్ల శ్రీనివాస్ యాదవ్, జన్మ శివ కుమార్, ఇద్దరినివాసం హైదరాబాద్ కు చెందిన వారు కాగా పారిపోయిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కేసు నమోదు చేస్తామని పోలిస్ అధికారులు తెలిపారు.

## రేబర్తిలో పెద్దమ్మ పండుగ ప్రారంభం

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైంది. ఉదయం 8:30 నిమిషాలకు పుట్టకు ధ్వని పోయుట,మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు పైలపోలు పైలలు తీయుట, మూడు గంటలకు జోగు తిరుగుట, సాయంత్రం నాలుగు గంటల 45 నిమిషాలకు జల కడువలతో మహిళలు డబ్బు చప్పులతో దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి దేవతామూర్తులకు జలాభిషేకం చేశారు. రాత్రి 7 గంటలకు ముదిరాజు కులస్తులు భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించారు. రాత్రి ఎనిమిది గంటల 30



నిమిషాలకు పుట్ట బంగారం తీసుకువచ్చి గటపు కుండను ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గూళ్ళ కొమురెల్లి, కుల పెద్ద గుళ్ళ కిష్టయ్య, ఉపాధ్యక్షులు నీరటి మల్లేశం, కార్యదర్శి గవ్వల గణేష్, కుల పెద్దలు నీరటి యాదయ్య, గీ కురు మైసయ్య, చింతల యాదగిరి, గూళ్ళ శ్రీను, ఆలయ పూజారి

## ఇష్ట గ్రూపు ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో సెలబ్రేషన్స్

సంగారెడ్డి మేజర్ న్యూస్ : 200 అడ్మిషన్ పూర్తయిన సందర్భంగా ఇష్టా గ్రూప్ సంగారెడ్డి అకాడమిలో సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్తా గ్రూప్ డైరెక్టర్లు వినోద్, కార్తీక్ లు మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటైన ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఐఐటి చుక్కారామయ్య మూడు నెలల్లోని 200 అడ్మిషన్లు పూర్తి కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి



అకాడమిలో అడ్మిషన్స్ తీసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పై నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలని తమ అకాడమీ అడ్మిషన్ తీసుకున్నందుకు వారి పిల్లలని అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని అన్నారు. ఇంతటి సెలబ్రేషన్ కి కారకులైన మేనేజ్మెంట్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆస్ట్రేలియాలో చదువుకునేందుకు సుమైరా ఖాన్‌కు స్కాలర్‌షిప్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆస్ట్రేలియాలో చదువుకునేందుకు షారూఖ్ ఖాన్ లా ట్రోబ్ విశ్వవిద్యాలయం పీహెచ్డీ స్కాలర్‌షిప్ ను సుమైరా ఖాన్కు న్యూఢిల్లీలో సోమవారం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ థియో ఫారెల్ అందజేశారు. ఈమె న్యూఢిల్లీకి చెందిన విద్యార్థి. ఈ స్కాలర్‌షిప్ కింద నాలుగు సంవత్సరాల కాలానికి 225,000 (ఏయూడీ) దక్కనుంది. ఈ సందర్భంగా షారుక్ ఖాన్ మాట్లాడుతూ భారతీయ సమస్యలు మాత్రమే కాకుండా ప్రపంచ సమస్యల పరిష్కారం కోసం భారతీయ మహిళల అభివృఎద్ధికి తోడ్పాటు అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. బలహీనమైన కమ్యూనిటీల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచాలనే సుమైరా అభిరుచి స్ఫూర్తిదాయకం అన్నారు. శాస్త్రీయ అధ్యయనం ద్వారా జీవితాలను మెరుగుపరచాలనుకునే ఇతర భారతీయ మహిళలకు ఆమె ప్రయాణం అద్భుతమైన పాఠమన్నారు. ఈ సందర్భంగా లా ట్రోబ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ థియో ఫారెల్ మాట్లాడుతూ షారుఖ్ ఖాన్ లా ట్రోబ్ యూనివర్శిటీ పీహెచ్డీ స్కాలర్షిప్ను ఒక విద్యార్థికి కొనసాగించడం గర్వంగా ఉందన్నారు. అత్యంత బలహీనంగా ఉన్న కొంతమందికి మద్దతు ఇవ్వడమే మా లక్ష్యమన్నారు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా ప్రపంచంలో అత్యంత సవాలుగా ఉన్న కొన్ని సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి షారుఖ్ ఖాన్తో లా ట్రోబ్ కలిగి ఉన్న బలమైన సంబంధానికి, భాగస్వామ్యానికి ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సుమైరా ఖాన్ మాట్లాడుతూ షారుక్ ఖాన్ స్కాలర్షిప్ అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది నా జీవితాన్ని మార్చి వేయనుందన్నారు. లా ట్రోబ్ గ్లోబల్ కమ్యూనిటీ ఆఫ్ పరిశోధకులతో పరస్పర చర్య చేయడానికి సంతోషిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ డైరెక్టర్ మితు భౌమిక్ మాట్లాడుతూ భారతీయ మహిళలకు విద్యావకాశాలను మరింతగా పెంచేందుకు లా ట్రోబ్ అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. షారుఖ్ ఖాన్ లా ట్రోబ్ యూనివర్శిటీ పీహెచ్డీ స్కాలర్షిప్ని మొదటిసారి గోపిక కొత్తంతరాయిల్ భాసి అందుకున్నారు. తన పీహెచ్డీ మొదటి సంవత్సరాన్ని తేనెటీగ వైరస్ల కోసం ఫీల్డ్-డిప్లాయబుల్ డయాగ్నస్టిక్ టెస్ట్లో, తేనెటీగ ఆరోగ్యానికి సహాయపడే చికిత్సలను అభివృఎద్ధి చేసే లక్ష్యంతో పూర్తి చేసింది.

# గీతమ్‌లో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), హైదరాబాద్ బుధవారం 'ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు.'పరిశుభ్రమైన నోరే..ఆరోగ్యకరమైన దేహం'అనే ఇతివృఎత్తంతో జరిగిన ఈకార్యక్రమం లో రూట్ కెనాల్, ఫేషియల్ ట్రామా కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాము నోముల ముఖ్య అతిథిగా హాజరై సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో నోటి పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు . నోటి ఆరోగ్యం, దేహిక ఆరోగ్య సమస్యల మధ్య సంబంధాన్ని డాక్టర్ రాము ప్రస్తావిస్తూ, నోటి నుంచి బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం చూవుతుంద న్నారు, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల వ్యాధి, నోటి దుర్వాసన వంటి సాధారణ దంత సమస్యలన నివారించడంలో క్రమబద్ధంగా బ్రష్ చేసుకోవడం, ఫ్లాసింగ్ వంటి మంచి నోటి పరిశుభ్రత పద్ధతులను ఆయన వివరించారు.ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ కె. మౌనిక మాట్లాడుతూ, సరైన జీర్ణక్రియ, ఆత్మగౌరవం, ఇరుగు పొరుగుతో సులువుగా కలవడం వంటి వాటి కోసం నోటిని ఆరోగ్యకరంగా ఉంచుకోవడం ఎంతో అవసరమ న్నారు. రోజుకు రెండుసార్లు మెత్తటి బ్రష్తో పళ్లు తోడుడం, నాలుకను ప్రతిరోజూ శుభ్రం చేయడం, చక్కెరను పరిమితంగా తీసుకోవడం, దంత వెద్యుడిని క్రమం తప్పకుండా సందర్శించడం, మరెన్నో నోటి పరిశుభ్రత పద్ధతులను ఆమె వివరించారు.గీతం స్టూడెంట్ లెఫ్ట్, గీతం ఫార్మసీ స్టూడెంట్ అసోసియేషన్ (జీపీఎస్ఏ) సహకారం తో నిర్వహించిన నోటి ఆరోగ్య అవగాహన శిబిరంలో అతిథులు ఇద్దరూ పాల్గొని, తగు సూచనలు చేశారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని ఈ కార్యక్రమాలను సమన్వయం చేశారు.నోటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, సాధారణ ఆరోగ్యానికి దానికి ఉన్న సంబంధం గురించిన అవగాహన, పెంపొందించడానికి ప్రతియేటా మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకు ంటారు. నోటి పరిశుభ్రత పద్ధతులను ప్రోత్సహించడంపై దృఎష్టి పెడతారు.




# మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కష్టపడి పనిచేసి గెలిపించుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృఎష్ణారావు కోరారు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం వేల కోట్ల రూపాయలతో అభివృఎద్ధి చేశామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న ఆనాటి మంత్రి కేటీఆర్ వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి అభివృఎద్ధికి సహకరించారని దీనికి కృఎతజ్ఞతగా మనందరం తిరిగి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అలాగే డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశాలకి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# నిజాం కళాశాలలో ప్రారంభమైన క్రికెట్ పోటీలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజాం కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు . బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ అధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ నినాదం తో అహగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువతలో ఐక్యతను ఆటల పోటీలు యువకులు, విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులో క్రీడారంగంలో నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. నేడు దేశం ఎదుర్కొంటున్న సామాజిక వివక్షతలకు వ్యతిరేకంగా, కులం, మతం పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భగత్ సింగ్ కోరుకున్న అసమానతలు, వివక్షలు లేని సమాజాన్ని నిర్మించాలని ఇప్పుడు ఇచ్చారు. విద్యార్థులు మతోన్మాదంపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జావేద్, ఎస్ఎఫ్ ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లేనిన్ ,అశోక్ రెడ్డి , ఎం కళాశాల అధ్యక్ష కార్యదర్శులు విగ్నేష్,అభిమన్యు కార్యకర్తలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూపేష్ గుప్తా నగర్ అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ-బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. మార్చి 9 నుండి 23 వరకు 15 రోజులు తో పాటు పోషణ పక్షం కార్యక్రమాలు కొనసాగుతాయని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ తెలిపారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వార్డ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్ పాషా, ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలలో రక్తహీనత లేకుండా ఉండటానికి పోషకాహార విశిష్టతను తల్లులకు వివరించారు. పాలు పండ్లు ఆకుకూరలు చిరుధాన్యాలు పిల్లల పెరుగుతలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనంతలక్ష్మి ,ఎస్ రేణుక, వరలక్ష్మి ,జే రేణుక ,భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు ధనమ్మ, రవళి ,సంగీత తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 20, 2024: తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకల శివకుమార్ గౌడ్ కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధు మోహన్ గౌడ్, తుక్కుగూడ కౌన్సిలర్ యాదగిరి రెడ్డి తో పాటుపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలాక్సీ ఏ35 5జీ విడుదలతో మిడ్-ప్రీమియం విభాగంలో బలోపేతం చేయనున్న శాంసంగ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశవు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ బుధవారం అద్భుతమైన అభిష్కరణలతో కూడిన గెలాక్సీ వీరిరి 56, 935 50లను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది.నూతన ఏ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్– రక్షణ ఏఐ ద్వారా మెరుగుపర చబడిన కెమెరా ఫీచర్లు అనేక ఇతర కొత్త ఫీచర్లతో పాటు ట్యాంపర్–సిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్ శాంసంగ్ వాక్స్ వాల్ట్తో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్స్ తో సహా మరెన్నో నూతన ఫీచర్స్ ను కలిగి ఉంటాయి.గత రెండు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్మార్ట్ ఫోన్ సిరిస్ గెలాక్సీ ఏ సిరీస్ నిలిచింది. ఎంజెడ్ వినియోగ నడుము అపూర్వమైన ఆదరణను పొందింది. గెలాక్సీ ఏర5 56 ఏ 35 ఎస్జీ విడుదల ప్రతిష్టాత్మక ఆవిష్కరణలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. గెలాక్సీ ఎరిపి 235 5జీ 5జీ స్మార్ట్ ఫోన్ సెగ్మెంట్, దేశంలో అత్యంత వేగంగా అభివృఎద్ధి చెందుతున్న మిడ్– ప్రీమియం రూ. 30,000–రూ. 50,0001 సెగ్మెంట్లో మా నాయకత్వాన్ని ఏకీకృఎతం చేయడం లో మాకు సహాయపడతాయని శాంసంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ ఘుప్రన్ అలం అన్నారు. మొదటి సారి, గిలాక్షీ ఏ55 56 ఒక మెటల్ ఫ్రేము పొందుతుంది. గెలాక్సీ 235 5జీ కి ప్రీమియం గ్లాస్ బ్యాక్ కలిగి ఉంది. ఈ పోస్టు మూడు: అధునాతన రంగులలో అందుబాటులో ఉన్నాయి–అవి అసమ్ లిక్. అమ్ ఐస్ బ్లూ నేవీ లో లభిస్తాయి. ఐపి 67 రేట్ చేయబడ్డాయి. అంటే మీటర్ మంచినీటిలో 30 నిమిషాల వరకు తట్టుకోగలవు అది దుమ్ము ఇసుకను నిరోధించడానికి కూడా నిర్మించబడ్డాయి.56–అంగుళాల ఎచ్ డి + సూపర్ అమోలెడ్ డిస్ప్లే కనిష్టీకరించిన బెజెల్స్, 120 రిఫష్ రేట్ చాలా మృఎదువైన పనితీరును అందిస్తుంది. ఈ స్మార్ట్ఫోన్లు ముందు వెనుక కాన్నింగ్ క్లాస్ విక్టస్–రక్షణతో వస్తాయి. గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఎ35 5జీ తో, శాంసంగ్ నాలుగు తరాల వరకు అండ్రాయిడ్ ఓఎస్ అప్గ్రేడ్లను ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలను అందిస్తుంది. అన్ని తాజా గెలాక్సీ ఆండ్రాయిడ్ పీచర్లతో పరికరాలను ఉంచడం ద్వారా వాటి జీవితచక్రాన్ని అప్టిమైజ్ చేస్తుంది.ఇతర ఆఫర్లు: శాంసంగ్ వాలెట్ మొదటి విజయవంతమైన పై రూ. 250 విలువైన అమెజాన్ వోచర్ను పొందండి.యుట్యూబ్ ప్రీమియం: 2 నెలలు ఉచితం (ఏప్రిల్ 2025 వరకు)మైక్రోసాఫ్ట్ 355: మైక్రోసాఫ్ట్ 365 బేసిక్ 6 నెలల క్లౌడ్ స్టోరేజ్ (100 జీబి వరకు, జూన్ 30, 2024లోవు రిడెంప్షన్ ను ఆఫర్ చేయండి),255 5జీ గెలాక్సీ ఏ35 5కొనుగోలుదారులు శాంసంగ్ ప్రత్యేకమైన భాగస్వామి స్టోర్లు, శామ్ సంగ్. కామ్ ఇతర ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి.

# హౌజింగ్ బోర్డు స్థల కబ్జాపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన రహీంపురా సి.ఐ.బి. క్వార్టర్స్ ప్రతినిధులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం మంగళ్‌హాట్ డివిజన్ రహీంపురాలోని సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్దగల హౌజింగ్ బోర్డుకు చెందిన ఖాళీ స్థలంను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని,అట్టి స్థలాన్ని కాపాడి, స్థానికుల అవసర నిమిత్తం కళ్యాణ మండపంను నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ స్థానిక సూర్య యూత్ అసోసియేషన్,గోషామహల్ నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫోరమ్ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లనుకల్సి వినతిపత్రం అందజేశారు. అందుకు ఇద్దరు మంత్రులు స్పందించి, ఇక్కడి స్థలం కబ్జా కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని వారు తగిన హామీ ఇచ్చినట్లు తెలిసింది. అదేవిధంగా గన్‌ఫౌండ్రి డివిజన్ ఇసామియాబజార్‌లోని మేఘరాజ్ భవన్‌వద్దగల ఖాళీ ప్రాంతంలో అంగన్‌వాడి కేంద్రాన్ని,మహిళా భవన్‌ను నిర్మించేందుకు తగిన నిధులను కేటాయించాలని ఫోరం కన్వీనర్ బద్దం సతీష్ గౌడ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. అనంతరం సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జైరాం,ఉపాధ్యక్షులు పరమేష్‌కుమార్,వినోద్‌కుమార్, జాన్సన్ రిచర్డ్,ఫోరం కన్వీనర్ బద్దం సతీష్‌గౌడ్‌లు మాట్లాడుతూ గతంలో సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్దగల హౌజింగ్ బోర్డుకి సంబంధించిన ఖాళీ స్థలాన్ని కబ్జా కాకుండా గృహ నిర్మాణ బోర్డు తరపున ప్రహరీ గోడను నిర్మిస్తుండగా, కబ్జాదారులు సంబంధిత కాంట్రాక్టర్‌ను భయభ్రాంతులకు గురిచేసి, నిర్మాణ పనులను అడ్డుకున్నారని వారు గుర్తు చేశారు. ఈ ఖాళీ స్థలంలో నిరుపేదలందరికి ఎంతో ఉపయోగపడేవిధంగా కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి,పొన్నం ప్రభాకర్‌లను కోరారు.

# శ్రీశ్యామ్‌బాబా నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃఅమలక ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం ఉదయం శ్రీశ్యామ్ బాబా ఫాల్గుణ మేళా,నిషాన్ యాత్రకు బజరంగ్ సేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు కాచిగూడవద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆశిష్ ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు వై.శ్రీనివాస్‌రావు,రాజశేఖర్,రాజరాం,ఆశిష్ వ్యాస్,జనార్ధన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం భుమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్.. కాప్రా ,తిరుమల శివపురి కాలనీ శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం లో భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భుమిపూజ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేకర్ రావు ,సుమన్ యాగంటి ,రాంగోపాల్ రెడ్డి ,రాజ బురడి ,గణేష్ గిరి ,రేవంత్ రాగం ,బిట్ల రమేష్ ,సుజిత్ బిల్లం ,సురేష్ భలేరావు , ,వెంకటి రవి కుమార్ ,బాల భాస్కర్ రావు ,యోగానంద్ ,నాగేంద్రనాథ్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు.

# ఉగాది కవితల పోటీలకు ఆహ్వానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో రాబోయే క్రోధి నామ సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలకు ఆసక్తి గల కవులు, రచయితలు పోటీలలో పాల్గొనాలన్నారు. ప్రధానంగా సామాజిక స్పృహ కల్గిన అంశం రాయొచ్చు అని, కవిత 10 నుండి 35 లైన్లకు మించరాదని, కవిత కొత్తదై ఉండాలని మూర్తి వివరించారు. ఇతర గ్రూప్‌లలోను పత్రికలు, సామాజిక మాధ్యమాలలో ప్రచురితమై ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. పోటీలకు పంపిన కవితలను విజేతలన ప్రకటించే వరకు మరే ఇతర చోట్ల పోస్ట్ చేయరాదన్నారు. కవితలను ఉగాది కవితల పోటీ తేదీ స్పష్టంగా వేసి ఏప్రిల్ 5వ తేదీ రాత్రి లోగా పోస్టు చేయాలని తెలిపారు. రాసిన కవిత తమదే అన్నట్లు ఎవరిది కాపీ కాదని తెలుపుతు ఒక లెటర్ కూడా దీంతో జతపరిచాలని, సమయం దాటిన తర్వాత వచ్చిన కవితలు పరిశీలనలోకి తీసుకోబడవన్నారు. తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనని, సరైన సమయంలో వచ్చిన కవితలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన వాటికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు మూర్తి తెలిపారు. కవితల పోటీలకు ప్రవేశ రుసుము వంద రూపాయలు నిర్ణయించామని, కవితలు పంపడంతో పాటు ఇతర వివరాలకు 8919416798 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని మూర్తి వెల్లడించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కుషాయిగూడ లోని సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అతి తక్కువ ఫీజులు తీసుకొని ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృఎషి చేస్తున్న డాక్టర్ అన్వేష్ ను అభినందించారు. సన్ సీడ్ హాస్పిటల్ ప్రారంభించిన అణతి కాలంలోనే 1500 ఇన్ పేషెంట్లకు, 5,000 పైగా ఔట్ పేషెంట్లకు వివిధ రకాల సేవలను, శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హాస్పిటల్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపార దృఎక్పథంతో కాకుండా సామాజిక బాధ్యతతో సేవలందిస్తున్న సన్ సీడ్ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. తక్కువ ధరకు కార్పొరేట్ స్థాయిలో చికిత్సలు అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. సన్ సీడ్ హాస్పిటల్ సేవలను క్షేత్రస్థాయిలో విస్తరించి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు. డాక్టర్ అన్వేష్, డాక్టర్ బానుచందర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ పావని లు సుమారు 300 మంది పేషెంట్లకు వైద్య శిబిరంలో బిపి, షుగర్, థైరాయిడ్, గైనకాలజీ, డెంటల్, డెర్మటాలజీ తదితర సమస్యలకు సలహాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్ సీడ్ హాస్పిటల్ సిబ్బంది కాప్రా లయన్స్ క్లబ్ ప్రతినిధులు సురేష్ కుమార్, హరీష్ రెడ్డి, విజయ్ కుమార్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రసాయన కార్బైడ్ ఇథైన్‌తో మాగబెట్టిన మామిడి పండ్లను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్ సిటీ పోలీసులు, ఫూడ్ సెఫ్ట్ అధికారులుకల్సి బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో,వేర్‌హౌస్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించగా, అందులో రసాయన మందులను మామిడి పండ్లమీద చల్లి,మామిడి కాయలను పండ్లుగా మార్చుతున్నట్లు తగిన సమాచారం లభించడంతో, బుధవారం సంబంధిత అధికారులుకల్సి దాడులు నిర్వహించి, ఐదుగురు నిందితులను పట్టుకుని,సుమారు 13లక్షల విలువైన మామిడి పండ్లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో అదనపు డి.సి.పి. అందె శ్రీనివాస్‌రావు, ఇన్ స్పెక్టర్ బి. బాలస్వామి, జాకీర్ హుస్సేన్, అల్లె నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడరాదు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- సిద్దిపేట పట్టణంలో వడగండ్ల వానకు నష్టపోయిన పంట పరిశీలన.
- సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందిస్తాం.
- అధికారులు పంట నష్టం అంచాన వేసి ఇవ్వండి.
- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ఉండాలని రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ భరోసానిచ్చారు. సిద్దిపేటలోని ఇమాంబాద్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పలువురు రైతుల పంట పొలాలు పాక్షికంగా ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం ఏ మేరకు జరిగిందో అంచనా వేసి తనకు నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఆ నివేదికను మంత్రులు కొండా సురేఖ. పొన్నం ప్రభాకర్. దామోదర్ రాజనర్సింహ. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రకృతి రూపంలో వడగళ్ల వాన పడి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. రైతులు ఎలాంటి నిరాశ నిస్పృహలకు పోవద్దని కాంగ్రెస్ పార్టీ తరఫున అన్న దాతలకు తను ఎప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నాయిని నర్సింహా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు , గుర్రం అంజిరెడ్డి,మంద పాండు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బోయ ఎల్లయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు వహాబ్,సత్యనారాయణ రాజిరెడ్డి,భాస్కర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# షురూ అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరోత్సవాలు



మునిపల్లి : మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకుడు కాదులూరి లక్ష్మి నర్సింహ్మా గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా అమ్మవారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనము, గోవుపూజ, సర్వదేవత ఆవాహిత పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యం, మంగళనీరాజనం, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే 21న (గురువారం) నాడు సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనము, గోవుపూజ, సర్వదేవత ఆవాహిత పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యం, మంగళనీరాజనం, తీర్థప్రసాద వితరణ, శ్రీ రేణుక ఎల్లమ్మ సమేత జమదగ్ని స్వామి వారి కళ్యాణం, అమ్మవారికి బోనాలు, అన్నదాన కార్యక్రమాలుఉంటాయని తెలిపారు. 22న (శుక్రవారం) నాడు సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్య వచనము, గోవుపూజ, సర్వదేవత ఆవాహిత పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యం, మంగళనీరాజనం, తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలతోపాటు వివిధ పూజా కార్యక్రమాలు ఉంటాయని కాంగ్రెస్ నాయకుడు నర్సింహ్మా గౌడ్ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

## జహీరాబాద్ పార్లమెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్



న్యాల్కల్, మేజర్ న్యూస్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని జహీరాబాద్ పార్లమెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం న్యాల్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన బీ ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యునిగా వుంటూ కష్టసుఖాల్లో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు . ప్రజలు తనకు అవకాశం ఇస్తే జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయిందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.

వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని జనాలు నిర్ణయించుకున్నారన్నారు. ఈసారి అందరం కష్టపడి పని చేస్తే జహీరాబాద్ నుంచి భారీ ఆధిక్యత వస్తుందన్నారు. ఈ కార్యక్రంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరువులో పడి గొర్ల కాపరి మృతి



టేక్మాల్ మేజర్ న్యూస్ : ఓ గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం మండలంలోని బొడ్మాట్ పల్లి లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట మండలం తునిగండ్ల గ్రామానికి చెందిన జంగంపల్లి రాములు (55) గొర్లను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు.మండలంలోని ఆయాగ్రామాల్లో తిరుగుతూ గొర్లను మేపుతున్నాడు. బొడ్మాట్ పల్లి చెరువులో గొర్లకు నీళ్లు తప్పేందుకు పోయాడు. ప్రమాదావశతు కాలు జారి చెరువులో పడ్డాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందిచడంతో సంఘటన స్థలానికి చేరుకొని గజ ఇతగాళ్ల సహాయంతో మృతదేహని వెలికితీసి పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులను ఆదుకోవాలి

## –సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీనివాస్ విజ్ఞప్తి




బెజ్జంకి,సూర్యన్యూస్: మండలంలో అకాలంగా కురిసిన వడగళ్ల వానకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బుధవారం సీపీఐ (ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ కోరారు.ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వరి,మొక్కజొన్న,పొద్దు తిరుగుడు పంటలు సాగు చేసిన రైతులకు చేతికి అందివచ్చే సమయంలో అకాలంగా కురిసిన వడగళ్ల వానకు తీవ్రంగా నష్టపోయారని.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పంట నష్టపోయిన

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరారు. బుధవారం ఉదయం అగ్రికల్చర్ ఆఫిసర్లు సిద్దిపేట రూరల్, అర్బన్, నారాయణరావుపేట మండలాల్లో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఆఫిసర్లతో తమ బాధను వెల్లగక్కారు. అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఎకరానికి 10000 చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. మరో రెండు రోజులు వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అధికారులు అందుబాటులో ఉండి రైతులను సహాయ సహకారాలు అందించాలన్నారు. కాగా మంగళవారం సాయంత్రం కురిసిన వాన కు పలు గ్రామాలలో వరి చేన్లు వాలిపోగా, పుల్లూరు గ్రామంలోని దేశెట్టి నారాయణ కు చెందిన మామిడి తోటలో పెద్ద ఎత్తున మామిడి కాయలు రాలిపోయాయి. సన్ ఫ్లవర్ పంట నేలకు ఓరగగా, మిర్చి, టమాట లాంటి కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.